


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 01-01-2020 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 98 పేజీలు : 8 వెల : 1 రూపాయి







## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

### ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి




విశాఖపట్నం : ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించేందుకు అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశించారు. సంక్రాంతి పండుగ లోగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి జాబితాలను గ్రామ సచివాలయలో

తరువాయి 2లో..










### సీఎం జగన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2019 మన రాష్ట్ర చరిత్రనే మేలిమలుపు తిప్పిన సంవత్సరంగా గుర్తుండిపోతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబంలోనూ ఆనందం నింపే సంవత్సరంగా 2020 గుర్తుండిపోవాలని కోరుకుంటున్నానని ఆయన తెలిపారు.



# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట : జిల్లా ప్రజలందరికీ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు ధర్మాన క ృష్ణదాస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ 2020 ప్రజలకు శుభాలు, సంతోషాలు, ఆనందాలు నింపే సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా సిరి సంపదలతో నిండాలని ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం తన క్యాంపు కార్యాలయం నుంచి ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఆయనకు ప్రజల దీవెనలు మెండుగా ఉండాలని కోరారు. నూతన సంవత్సరం రాక మునుపే ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితాల్లో మంచి మార్పులు వచ్చాయని, వారికి సుపరిపాలన అందుతున్నదని, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరి హృదయాన్ని స్ప ృశించేలా ఉంటున్నాయని తెలిపారు. నేటి నుంచి గ్రామ/వార్డు సచివాలయాల్లో 530కి పైగా పౌర సేవలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. పాఠశాలల్లో పిల్లలను చదివిస్తున్న తల్లుల ఖాతాలో జనవరి 9న అమ్మఒడి పేరిట రూ. 15 వేలు జమ చేస్తామన్నారు.

ఉగాది రోజున అర్హులైన ప్రతిఒక్కరికీ ఇళ్ల స్థలాల పంపిణీ చేపడతామన్నారు. ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలతో నవశకం వైపు అడుగులు వేస్తున్నామని చెబుతూ తన సందేశంలో ప్రజలకు మరోసారి కృష్ణదాస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



శృంగవరపు కోట నియోజకవర్గం లక్కవరపు కోట మండలం, తలారి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, శాసన సభ్యులు కడుబండి శ్రీనివాసరావు తదితరులు

# ఎం.కొత్తపల్లిలో డెయిరీ రైతులకు పండుగ బోనస్ పంపిణీ



రైతులకు బోనస్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, డెయిరీ డైరెక్టర్ దాడి గంగరాజు

చోడవరం : మండలంలోని గంధవరం పంచాయతి శివారు ఎం.కొత్తపల్లిలో పాల సంఘం రైతులకు విశాఖ డెయిరీ అధికారులు 1లక్షా, 55 వేల 274 రూపాయల బోనస్‌ను మంగళవారం పంపిణీ చేశారు.

కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీతో పాటు, విశాఖ డెయిరీ డైరెక్టర్ దాడి గంగరాజు పాల్గొని పాడి రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డెయిరీ సూపర్ వైజర్లు కె.ముత్యాలనాయుడు, శేఖర్, వై.సి.పి మండల పార్టీ అధ్యక్షులు పల్లా నరసింగరావు, మొల్లి ప్రసాదు,బొడ్డేడ సూర్య నారాయణ, పాల సంఘం అధ్యక్షులు నంబారు అంజి, విద్యాకమిటీ ఛైర్మన్ ఎన్.సుబ్రమణ్యం, వేతన కార్యదర్శి నంబారు కొండల రావు, పాల సంఘం డైరెక్టర్లు బోడి నాగేశ్వరరావు, నూకు నాయుడు, ఈశ్వరరావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**ఏపిటిఎఫ్ కేలెండర్ ఆవిష్కరణ:**

చోడవరం పట్టణంలోని వై.సి.పి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కరణం ధరర్మశ్రీ చేతుల మీదుగా ఏ.పి.టి.ఎఫ్ కేలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ నాయకులు టి.త్రినాద్, వి.గోవిందరావు, గొల్లు శ్రీనివాసరావు, మోసూరు మహాలక్ష్మినాయుడు, ప.వి.రమణి తదితరులు పాల్గొన్నారు.

# రూ.6 కోట్లతో కాలువల నిర్మాణం

కోటవురట్ల : మండలంలో సుమారు రూ.6 కోట్లతో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి చర్యలు తీసుకున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కరుణ తెలిపారు. ప్రధాన రహదారికి ఇరువైపులా కాలువల నిర్మాణానికి కొలతలు తీశారు. నీరు నిల్వ ఉన్న చోట తప్పకుండా కాలువను ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. తొలి దశలో బాపిరాజు కొత్తపల్లి, కైలాసపట్నం, తంగేడు, ఆక్సాహెబ్‌పేట గ్రామాల్లో కాలువలను నిర్మిస్తామని తెలిపారు.

# ఉమ్మడి అకౌంట్ ప్రారంభించాలి

నాతవరం : మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉమ్మడి బ్యాంక్ అకౌంట్ ప్రారంభించాలని నాతవరం ఎంఇఒ టి.అమృతకుమార్ సూచించారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రధానోపాధ్యాయుడు, మండల సైట్ ఇంజనీర్, మరో ముగ్గురు విద్యార్థుల తల్లిదండ్రులతో ఉమ్మడి బ్యాంక్ అకౌంట్ ప్రారంభించాలన్నారు. పాఠశాలలో సౌకర్యాల కల్పనకు అవసరమైన నిధులను ప్రభుత్వం ఈ అకౌంట్‌లో జమ చేస్తుందని చెప్పారు. ఈ ఐదుగురు సభ్యుల ఆమోదం మేరకు అకౌంట్‌లో లావాదేవీలు జరుగుతాయన్నారు. రెండు రోజుల్లో పాఠశాలకు సమీపంలో ఉన్న జాతీయ బ్యాంక్‌లో తప్పనిసరిగా ఉమ్మడి అకౌంట్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. నాతవరం మండలంలో అమ్మఒడి పథకానికి మొత్తం 9706 మంది దరఖాస్తులు చేయగా, వీరిలో 701 మందిని అనర్హులుగా గుర్తించి ప్రభుత్వం జాబితా విడుదల చేసిందన్నారు. తగిన ధ్రువపత్రాలతో విద్యా సంక్షేమ సహాయకుల ద్వారా తనకు సవరణ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పాఠశాలలో పని చేస్తున్న పారిశుద్య సిబ్బంది వేతనాలు చెల్లించేందుకు ప్రభుత్వం వివరాలు తీసుకుందని తెలిపారు.

# విశ్రాంత జీవితం సంతోషంగా, ఆనందంగా సాగాలి

## అదనపు కమిషనర్ ఏ.వి.రమణి



విశాఖపట్నం : విశ్రాంత జీవితం సంతోషంగా, ఆనందంగా కొనసాగాలని జివియంసి అదనపు కమిషనర్ ఏ.వి.రమణి పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం ఆమె రిటైరైన ఉద్యోగులైన జివియంసి ప్రధాన కార్యాలయం ఆడిట్ విభాగం సూపరింటెండెంట్ మంత్రి శాలివాహన, మజ్దూరులు జోన్ -4 వాటర్ సప్లై సి.హెచ్ తమ్మారావు, ఇఇ-3 వర్క్స్ విభాగం డి.వరలక్ష్మి, వాచ్‌మెన్ గంగ బహుదూర్ లను సన్మానించారు. జివియంసిలో పనిచేసి ఆనందంగా రిటైర్ అవడం కూడా ఒక అదృష్టంగా పేర్కొన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. సూపరింటెండెంట్ శాలివాహన చిత్తశుద్ధి బాధ్యతతో తన సేవలను జివియంసి కి అందించారని తెలిపారు. ఉద్యోగ నిర్వహణలో పలు ఉన్నత అధికారులతో ప్రశంసలు, మన్ననలు పొందారు. ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు మాట్లాడుతూ సూపరింటెండెంట్ శాలివాహన జివియంసి అన్ని విభాగాల పనులపై ప్రత్యేక శ్రద్ధ కనపరిచేవారన్నారు. మంచి నేర్పరితనం తో అందరికి సహాయ సహకారాలు అందించి తోటి ఉద్యోగులకు ఆదర్శంగా నిలచారన్నారు. కార్యక్రమంలో డిసిఆర్ ఎమ్.వి.డి ఫణిరామ్, డిపిఓ డి.లక్ష్మి, ఎ.ఓ ముత్యాలరావు, సూపరింటెండెంట్‌లు మంజుల, నర్సింగరావు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సాఫ్ట్‌బాల్ సెలక్షన్‌లో జాతీయ స్థాయికి ఎంపిక

నర్సీపట్నం : వేములపూడి పిబిఎం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు పి.అభిషేక్, బి.లక్ష్మణస్వామిలు అనంతపురంలో జరిగిన అండర్-11 సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. వీరు జనవరి 30న జరిగే జాతీయ పోటీల్లో పాల్గొననున్నారని వ్యాయామ ఉపాధ్యాయుడు డి.రవి విజయభానుకు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ఎస్.మోహన్‌రావు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

మొదటి పేజీ తరువాయి

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ప్రదర్శించాలన్నారు. మంగళవారం నవశకం కార్యక్రమాలపై ముఖ్యమంత్రి రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 2020 సంవత్సరం నుండి ఏపీఎస్ఆర్టీసీ ప్రభుత్వ సంస్థగా మారుతున్నందున ప్రతి డిపోలో సమావేశాలు నిర్వహించాలని, మంత్రులు, ఎమ్మెల్యేలు వాటిలో పాల్గొనాలని ఆదేశించారు. జనవరి 3వ తేదీ నుండి ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ మొదలవుతుందన్నారు. వేయి రూపాయలు దాటిన 2059 వ్యాధులకు ఉచితంగా చికిత్స చేస్తారన్నారు. రెండవ తేదీ నుండి రైతు భరోసా లో లబ్ధిదారులను గుర్తించడం, అమ్మ వడి లబ్ధిదారుల తుది జాబితా ఖరారు చేస్తారన్నారు. నాలుగవ తేదీ నుండి తల్లిదండ్రులు, పేరెంట్స్ కమిటీలతో కలిసి 8 తేదీ వరకు అమ్మ ఒడి, మధ్యాహ్న భోజన పథకం ఆధునీకరణ, ఇంగ్లీష్ మీడియం, నాడు నేడు కార్యక్రమాలపట్ల అవగాహన కల్పిస్తారని చెప్పారు. ఫిబ్రవరి 12న గత నాలుగు సంవత్సరాలలో ఆత్మహత్యలు చేసుకున్న 556 మంది రైతుల యొక్క కుటుంబాలకు రూ. ఐదు లక్షలు చొప్పున చెల్లిస్తామన్నారు . ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్న ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమానికి ఇప్పటి నుంచి అన్నీ సిద్ధం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఉగాది నాటికి ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు.జనవరి మాసాన్ని మాసంగా పరిగణిస్తూ బాలలు, స్త్రీలపై అత్యాచారాలను నిరోధించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేయడం, ప్రత్యేక అధికారులు, సిబ్బందిని నియమించడం చేయాలన్నారు. ఈ విషయం అందరికీ తెలిసేలా ప్రచారం చేయాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో విశాఖపట్నం నుండి కలెక్టర్ వినయ్ చంద్, జాయింట్ కలెక్టర్లు ఎన్ వేణుగోపాల్ రెడ్డి, ఎల్ శివ శంకర్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రతిష్ట, డిఆర్వో శ్రీదేవి, పిడి డిఆర్డిఎ విశ్వేశ్వరరావు ముఖ్య ప్రణాళికాధికారి, డీఈఓ లింగేశ్వర రెడ్డి, డియంఅండ్ హెచ్ఓ తిరుపతి రావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం పురోగతిపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్



విశాఖపట్నం : ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం పై క్షేత్రస్థాయిలో భూములను తనిఖీ చేస్తామని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ తెలిపారు. మంగళవారం నాడు డివిజన్ అధికారులు, తహసిల్దార్ లతో ఆయన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ రేపు జిల్లాలో పర్యటించనున్నారని తెలిపారు. ఆయన అర్బన్, గ్రామీణ మండలాలలో పర్యటించి, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తారని తెలిపారు.గ్రామ, వార్డు సచివాలయాలను సందర్శిస్తారని తెలిపారు. ప్రతి తహసీల్దారు తమ మండలంలో ప్రతి గ్రామంలోనూ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, వీఆర్వోలు, సర్వేయర్లు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. గ్రామం మ్యాప్, ఎఫ్ ఎం బి, అడంగల్ రికార్డులు, 22 ఏ జాబితాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రభుత్వం గతంలో వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలకు కేటాయించి నిరుపయోగంగా ఉన్న భూముల వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. అంశాల వారీగా ఖచ్చితమైన, సమగ్రమైన డేటాను రూపొందించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో జనవరి ఐదవ తేదీ వరకు అర్హులైన లబ్ధిదారులకు కావలసిన ప్లాట్లను సిద్ధం చేయాలని తెలిపారు. భూ సేకరణలో రైతులు స్వచ్ఛందంగా భూములు ఇవ్వడానికి ఒప్పుకున్నప్పుడు చట్టప్రకారం నష్టపరిహారం అందించడానికి ఏర్పాట్లు పూర్తిచేయాలని తెలిపారు. నర్సీపట్నం డివిజన్లో జనవరి పదిహేనవ తేదీలోగా ఈ ప్రక్రియ పూర్తిచేయాలని తెలిపారు. ఆర్ డి ఓ లు వ్యక్తిగతంగా భూములను తనిఖీ చేసి నివేదించాలని తెలిపారు. అర్బన్ ప్రాంతంలో ల్యాండ్ పూలింగ్ సందర్భంగా ప్రభుత్వ భూముల ఆక్రమణల వివరాలు, కాల వ్యవధి ప్రకారం పట్టిక రూపొందించాలని తెలిపారు. ప్రతి సచివాలయం లోనూ అర్హులైన లబ్ధిదారుల జాబితాను, అనర్హుల జాబితాను, అర్హత ప్రమాణాలను, సంబంధిత అధికారుల వివరాలను తప్పనిసరిగా నోటీస్ బోర్డులో ఉంచాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్లు ఎల్. శివ శంకర్, ఎం. వేణుగోపాల్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఆర్డీవోలు కిషోర్, సీతారామారావు, లక్ష్మి శివ జ్యోతి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ఆరు నెలల్లోనే నియోజకవర్గంలో 300 కోట్ల అభివృద్ధి, సంక్షేమం చేశాం

## నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్



నర్సీపట్నం : తాను మొదటి సారిగా ఎమ్మెల్యేగా గెలిచిన ఆరు నెలల కాలంలోనే నియోజకవర్గంలో రూ.300 కోట్ల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంతో పాటు నర్సీపట్నం నియోజకవర్గంలో ప్రగతికి కృషి చేస్తున్నారన్నారు. రానున్న కాలంలో మరిన్ని అభివృద్ధి పథకాలకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. తద్వారా నర్సీపట్నం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో నిరుపేదలకు ఉగాదికి నాటికి 8460 మందికి ఇళ్ల స్థలాలు, 7028 మందికి ఇళ్లను అందజేస్తామన్నారు. 36వేల మందికి పైగా పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 1360 మంది వాలంటీర్లను నియమించామన్నారు. నాతవరం మండలం 336 మంది, గొలుగొండ మండలం 322, నర్సీపట్నం రూరల్ 144, నర్సీపట్నం మున్సిపాలిటీ 286, మాకవరపాలెం 272, సచివాలయ ఉద్యోగులు మొత్తం 493 మంది కాగా నాతవరం మండలం 85, గొలుగొండ మండలం 110, నర్సీపట్నం రూరల్ 67, నర్సీపట్నం మున్సిపాలిటీ 132, మాకవరపాలెం మండలం 99 మందిని నియమించామని తెలిపారు.

వైయస్సార్ రైతు భరోసాకు సంబంధించి నియోజకవర్గం మొత్తం 35,190 మంది రైతులు లబ్ధి పొందారన్నారు. వైయస్సార్ అమ్మఒడి పథకం కింద నియోజకవర్గంలో 35654 మందికి లబ్ధిపొందుతారన్నారు. నియోజకవర్గంలో మొత్తం 61 సచివాలయాలు ఏర్పాటు చేశామన్నారు. 40 సచివాలయాలకు 25లక్షలు, 21 సచివాలయాలకు రూ.40లక్షలు, 5జిపి భవనాలకు రూ.17లక్షలు ఖర్చు చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి రూ.10కోట్లు మంజూరయ్యాయన్నారని తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ కింద సిఎండిఎఫ్ కింద రూ.కోటి, వాటర్ గ్రిడ్‌కు రూ.180 కోట్లు, డ్రైన్స్‌కు రూ.20కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. నియోజకవర్గంలో ప్రభుత్వ మద్యం దుకాణాల్లో సేల్స్‌మేన్‌లు 67 మంది, సూపర్‌వైజర్లు 29 మంది, వాచ్‌మేన్‌లు 24మంది, క్లీనర్‌లు 24 మంది నియమించామన్నారు. మన బడి నాడు నేడు పథకం కింద 92 పాఠశాలలను అభివృద్ధి చేయనున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరై మధ్యలో నిలిచిపోయిన ప్రజలు ప్రజలకు అవసరమైన వాటిని కొనసాగిస్తామని చెప్పారు. ఇందులో భాగంగా పెద్ద చెరువు ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేయడం, వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి కొత్తవీధి మీదుగా పెదబొడ్డేపల్లి వరకు ప్రతిపాదించిన రోడ్డు నిర్మాణం, పెదబడ్డేపల్లి వద్ద రెండో వంతెన నిర్మాణ పనులను కొనసాగించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చినప్పుడు పూల బొకేలు తీసుకురావద్దని, విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు, పెన్నులు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

# కొత్త ఏడాదిలో తొలి కార్యక్రమం అదే : సీఎం జగన్

- జనవరి 1న ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం
- 2059 రోగాలకు ఆరోగ్య శ్రీ వర్తింపు
- ఫిబ్రవరి నుంచి రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు
- ఆత్మహత్య చేసుకున్న రైతులకు పరిహారం చెల్లింపు



అమరావతి : స్పందనపై సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అమ్మ ఒడి, రైతు భరోసా, ఇళ్ల పట్టాల పంపిణి వంటి కీలక పథకాలు లబ్దిదారులకు ఖచ్చితంగా చేరాలని సీఎం ఆదేశించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి అవకతవలకు చోటు ఇవ్వకూడదని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నూతన సంవత్సరంలో జనవరి 1న ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం అవుతుందని సీఎం గుర్తుచేశారు. కొత్త ఏడాదిలో ఇదే తొలి కార్యక్రమం అని వ్యాఖ్యానించారు. మంగళవారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో స్పందనపై అధికారులు నిర్దేశం చేశారు. కొత్త ఏడాదిలో మరింత ఉత్సాహంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. కొత్తగా 2059 రోగాలకు ఆరోగ్య శ్రీ కింద చికిత్స అందించాలని అధికారులకు సీఎం ఆదేశించారు. స్పందనలో వస్తున్న విజ్ఞాపన పత్రాలు పరిష్కారంలో నాణ్యతకోసం ఇప్పటికే మనం విధానాలను ఏర్పాటు చేసుకున్నాం. వివిధ పథకాలకు సంబంధించి లబ్ధి దారుల ఎంపిక, సోషల్ ఆడిట్ తయారుచేయాలి. వైఎస్సార్ నవశకానికి సంబంధించి ఇళ్లపట్టాలు, పెన్షన్లు, రేషన్‌కార్డులకు సంబంధించి దాదాపు 60 శాతం దరఖాస్తులు వస్తున్నాయి. ఈ మూడు అంశాల మీద అర్హతలు, అర్హులైన వారి జాబితాలు, సోషల్‌ఆడిట్ తదితర విషయాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో డిస్‌ప్లే చేయాలి. కొత్తరేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు ఫిబ్రవరి 1 నుంచి పంపిణీ చేయాలి. మనకు ఓటు వేయనివారు కూడా అర్హులైతే పథకాన్ని వర్తింపు చేయాలి. కొత్తగా అర్హులైన వారి జాబితాలను వెంటనే గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శించాలి. ఆరోగ్య శ్రీ, అమ్మ ఒడికి సంబంధించి అర్హుల జాబితాలను ఇప్పటికే గ్రామ, వార్డు సచివాలయాల్లో సోషల్ ఆడిట్ కోసం డిస్‌ప్లే చేస్తున్నాం. అధికారులు అర్హతలను కూడా గ్రామ, వార్డు సచివాలయాల్లో డిస్‌ప్లే చేయండి. రైతు భరోసా, అమ్మ ఒడి, ఇళ్లపట్టాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు సహా పథకాలకు సంబంధించి అర్హతలను, జాబితాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో సంక్రాంతి నాటికి ప్రదర్శించాలి.

# సాంప్రదాయ పద్ధతులకు శాస్త్రీయ పద్ధతులు జోడిస్తే మరింత సంపద అభివృద్ధి

## చోడవరంలో గొర్రె పొట్టేళ్ళ ప్రదర్శన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ


బహుమతి సాధించిన పొట్టేళ్ళతో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తదితరులు

చోడవరం : గొర్రె పొట్టేళ్ళ పెంపకంలో సాంప్రదాయ పద్ధతులతో పాటు ఆధునిక శాస్త్రీయ పద్ధతులను జోడించడం ద్వారా మరింత సంపద పెరిగి అభివృద్ధి సాధించవచ్చని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం పట్టణంలోని పశు వైద్యశాల ఆవరణలో మంగళవారం నియోజక వర్గస్థాయి గొర్రె పొట్టేళ్ళ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో సుమారుగా 180 గొర్రెల పెంపకందార్ల సొసైటీలు ఉన్నాయని, ప్రభుత్వ ద్వారా గొర్రెలకు భీమా పథకం ఉచితంగా అందిస్తుందని, అలాగే ఒక లబ్దిదారునికి మందలో ఒక గొర్రె చనిపోతే 6 వేలు ఇస్తుందని, ఇలా 20 గొర్రెల వరకు నష్ట పరిహారం పొందవచ్చన్నారు. 4 నెలలకు ఒక మారు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా అందిస్తుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గొర్రె పెంపకం దార్లుకు షెడ్డులు, గొర్రెలకు అందించే పోషకాహారం ప్రభుత్వం అందించేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోరుతానన్నారు. అంతకు ముందు గరివిడి వెటర్నరీ కళాశాల డీన్ జి.వెంకటనాయుడు మాట్లాడుతూ పొట్టేళ్ళ మార్పిడి పద్ధతి ద్వారా అధిక లాభాలు పొందవచ్చని వివరించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి నగదు బహు మతులను అందచేశారు.

ఈ కార్యక్రమంలో పశు వైద్యశాఖ ఉప సంచాలకులు కరుణాకర్‌రావు, సహాయ సంచాలకులు రామ్మోహన్‌రావు, రాజ్ గోపాల్, నీలయ్య, చోడవరం ఏ.డి. టి.చిన్నంనాయుడు, పశువైద్యాధికారులు టి.ప్రశాంత్ కుమార్, ఎ.అరుణ కిరణ్, శివకుమార్, గణేష్,లక్ష్మీలిఖిత, కృష్ణ వేణి, గొర్రెల పెంపకం దార్ల జిల్లా సమాఖ్యఅధ్యక్షులు గంటా శ్రీరామ్, రాష్ట్ర సభ్యులు పినబోయిన అప్పారావు యాదవ్, వై.సిపి.జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడువాక సత్యారావు, మండల పార్టీ అధ్యక్షులు పల్లా నరసింగరావు, టౌన్ అధ్యక్షులు పుల్లేటి వెంకటరావు, జ్యోతుల నెహ్రు, సూరిశెట్టి నాగదుర్గ గోవింద, కలగర్ల శేషు, పశు వైద్య సిబ్బంది, వివిధ గ్రామాలకు చెందిన గొర్రెల పెంపకం దార్లు తదితరులు పాల్గొన్నారు.


ప్రదర్శనకు ఉంచిన పొట్టేళ్ళతో గొర్రెల పెంపకం దార్ల సంఘం రాష్ట్ర సభ్యులు పినబోయిన అప్పారావు యాదవ్

# నవచైతన్య తాండ్రపాపారాయుడు వెలమ సంఘ అధ్యక్షునిగా కొటాన రాము ఏకగ్రీవంగా ఎన్నిక



సబ్బవరం : సబ్బవరం నవ చైతన్య తాండ్రపాపారాయుడు వెలమ సంఘం అధ్యక్షునిగా కోటన రాము ను ఎన్నుకున్నారు. సబ్బవరం మండలం లోని కొప్పుల వెలమ సామాజిక వర్గం నేతలు రాజకీయంగా అతీతంగా మంగళవారం స్థానిక నూకాలమ్మ ఆలయం ఆవరణలో నిర్వహించిన సమావేశంలో సబ్బవరం పంచాయతీ వెలమ సంఘం అధ్యక్షుడు బర్ల రమణ అధ్యక్షతన నవచైతన్య తాండ్రపాపారాయుడు వెలమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వెలమ సంఘం అధ్యక్షునిగా కోటాన రాము, ఉపాధ్యక్షుడిగా రొంగలి దేముడు బాబు, వనం అచ్చం నాయుడు, ప్రధాన కార్యదర్శిగా తమరాన బంగారు నాయుడు, బోకం రామునాయుడు ,కోశాధికారిగా బోకం కాసుబాబు ,కార్యవర్గ సభ్యులుగా పంచదాడ శ్రీను, ఆదిరెడ్డి పైడిం నాయుడు, గండి సన్యాసిరావు, పైలసత్యనారాయణ, కొరుపోలు గోవింద, కొల్లి అప్పలనాయుడు, సూరెడ్డి గోవిందా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన వెలమ సంఘం అధ్యక్షుడు కోటన్న రాము మాట్లాడుతూ కొప్పుల వెలమ సంఘం సామాజిక వర్గానికి సంబంధించిన అన్ని సమస్యలు అతీతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ కొటాన అప్పారావు, మాజీ ఎంపీపీ గండి దేముడు బాబు ,గండి ముత్యాల నాయుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, పంచాయతీ మాజీ సర్పంచ్ మండల సముద్రం బోకం అప్పలనాయుడు సింగంపల్లి శ్రీను, బోకం అర్జునరావు, బోకం బాలకృష్ణ బోజింకి వెంకటేష్, బైలపూడి దేముడుబాబు, రెడ్డి దేముడు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య విద్యార్ధుల విజయకేతనం



విశాఖసిటీ : శ్రీకాకుళం ఆదిత్య డిగ్రీ కళాశాల వారు నిర్వహించిన మేనేజ్ మెంట్ ఈవెంట్ డాజ్ లా 2కె19 పోటీలలో వివిధ కళాశాలలకు చెందిన బి.బి.ఎ విద్యార్ధులు 200 మంది పోటీపడగా, స్థానిక గోపాలపట్నం ఆదిత్య కళాశాల విద్యార్ధులు అనేక బహుమతులు గెలుచుకున్నారు. మార్కెటింగ్ ఈవెంట్‌లో బి. సాయి కుమార్, వై.కిరణ్, పి.లోకేష్‌లకు ప్రథమ బహుమతిని, క్విజ్ పోటీలో ఎన్. సుస్మి, వి. ప్రవళిక, పి.తులసి, కె.మౌనిక, పి.తేజశ్రీ,జి. పవన్ శంకర్ లకు ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తులసీరావు, ప్రిన్సిపాల్ కామర్స్ అండ్ మేనేజ్ మెంట్ అంబేద్కర్ యూనివర్శిటీ మరియు ప్రత్యేక అతిథిగా ఎన్.రామరాజు, వైస్ ప్రెసిడెంట్, ఎన్.ఎ.సి.ఎల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె. మురళీమోహన్ రావు గారు బహుమతులు పొందిన విద్యార్ధులను ప్రశంసించారు. వైస్ ప్రిన్సిపాల్ డి.వి.వి ఫణికుమార్, మేనేజ్ మెంట్ విభాగాధిపతి శ్రీమతి ఎస్.

జయలక్ష్మి, మరియు అధ్యాపకులు ఎన్. ధనుంజయ్ రావు, శ్రీమతి బి. కనకమహాలక్ష్మి విద్యార్ధులను అభినందించారు.

# రోడ్డు పనులకు శంకుస్థాపన

## గ్రామస్తులతో శంకుస్థాపన చేసిన వై.ఎస్.ఆర్ నాయకులు



కొయ్యూరు : మండలంలో ఆ కోత్తురు, మాడుగుల చిన్నమల్లవరం గ్రామాలలో రోడ్డు పనులను గ్రామస్తులతో, వైయస్ఆర్ పార్టీ నాయకులు పనులకు శంకుస్థాపన చేయించారు. ఎన్నో ప్రభుత్వాలు మారిన, మా గ్రామాల రోడ్డు పనులను నాయకులు పట్టించుకొలేదు. ముఖ్యమంత్రి జగన్ దయ వల్ల, రోడ్డు మంజూరు చేశారని గ్రామస్తులు తెలిపారు. ఇటు మండల కేంద్రాని రావా లంటే నానా ఇబ్బందులు పడేవారమన్నారు. జగన్ అన్న దయవల్ల. రోడ్డు కష్టాలు తొలగి పోయాయి అని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


చినముషిడివాడ, వాడపాలెంలోని ప్రాథమిక పాఠశాలలో సంత్ నిరంకారీ మిషన్ వారి క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మిరిపురి ప్రేమ్‌జీ, స్కూల్ హెడ్ మాస్టర్, కనకారావు, గద్దిపల్లి అప్పారావు, గద్దిపిల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

# వెబ్‌సైట్‌లో ఏపి ఆర్‌సెట్ పరీక్ష ఫలితాలు

## కన్వీనర్ ఆచార్య కె.శ్రీనివాసరావు

ఆంధ్రాయూనివర్శిటీ : రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో పరిశోధనల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపిఆర్‌సెట్ పరీక్ష ఫలితాలను విడుదల చేసి సంబంధిత వెబ్‌సైట్‌లో ఉంచినట్లు కన్వీనర్ ఆచార్య కె.శ్రీనివాస రావు తెలిపారు. మౌఖిక పరీక్షల తేదీలను త్వరలో ఉన్నత విద్యామండలి వెల్లడిస్తుందన్నారు. పరీక్షలో అర్హత సాధించిన వారు వెబ్‌సైట్ నుంచి పూర్తి వివరాలు పొందాలని సూచించారు.

# 6గురు ముద్దాయిలు అరెస్టు

## 40లీటర్లు నాటుసారాయి స్వాధీనం

పెద్దాపురం: పెద్దాపురం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటుసారాయి మరియు అక్రమ మద్యం అరికట్టుటకై ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎంఆర్‌కె.దాస్ వారి ఆధ్వర్యంలో పెద్దాపురం జగ్గంపేట గండేపల్లి మండలాల పరిధిలో దాడులు నిర్వహించడమైనది. 32 మద్యం సీసాలు మోటార్‌బైక్‌పై రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు చేయడమైనది.

# ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం పై క్షేత్రస్థాయిలో భూములను తనిఖీ చేస్తాం : జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్



విశాఖపట్నం : ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం పై క్షేత్రస్థాయిలో భూములను తనిఖీ చేస్తామని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ తెలిపారు. మంగళవారం డివిజన్ అధికారులు, తహసిల్దార్ లతో ఆయన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ రేపు జిల్లాలో పర్యటించనున్నారని తెలిపారు. ఆయన అర్బన్, గ్రామీణ మండలాలలో పర్యటించి, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తారని తెలిపారు.గ్రామ, వార్డు సచివాలయాలను సందర్శిస్తారని తెలిపారు. ప్రతి తహసీల్దారు తమ మండలంలో ప్రతి గ్రామంలోనూ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, వీఆర్వోలు, సర్వేయర్లు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.గ్రామం మ్యాప్, ఎఫ్ ఎం బి, అడంగల్ రికార్డులు, 22 ఏ జాబితాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

ప్రభుత్వం గతంలో వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలకు కేటాయించి నిరుపయోగంగా ఉన్న భూముల వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. అంశాల వారీగా ఖచ్చితమైన, సమగ్రమైన డేటాను రూపొందించాలని తెలిపారుఏజెన్సీ ప్రాంతంలో జనవరి ఐదవ తేదీ వరకు అర్హులైన లబ్ధిదారులకు కావలసిన ప్లాట్లను సిద్ధం చేయాలని తెలిపారు. భూ సేకరణలో రైతులు స్వచ్ఛం దంగా భూములు ఇవ్వడానికి ఒప్పుకున్నప్పుడు చట్టప్రకారం నష్టపరిహారం అందించడానికి ఏర్పాట్లు పూర్తిచేయాలని తెలిపారు. నర్సీపట్నం డివిజన్లో జనవరి పదిహేనవ తేదీలోగా ఈ ప్రక్రియ పూర్తిచేయాలని తెలిపారు. ఆర్ డి ఓ లు వ్యక్తిగతంగా భూములను తనిఖీ చేసి నివేదించాలని తెలిపారు.అర్బన్ ప్రాంతంలో ల్యాండ్ పూలింగ్ సందర్భంగా ప్రభుత్వ భూముల ఆక్రమణల వివరాలు, కాల వ్యవధి ప్రకారం పట్టిక రూపొందించాలని తెలిపారు.

ప్రతి సచివాలయం లోనూ అర్హులైన లబ్ధిదారుల జాబితాను, అనర్హుల జాబితాను, అర్హత ప్రమాణాలను, సంబంధిత అధికారుల వివరాలను తప్పనిసరిగా నోటీస్ బోర్డులో ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్లు ఎల్. శివ శంకర్, ఎం. వేణుగోపాల్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, ఆర్డీవోలు కిషోర్, సీతారామారావు, లక్ష్మీ శివ జ్యోతి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# విఎంఆర్డిఏ ద్వారా విశాఖ రూపురేఖలు మారుస్తాం

## విఎంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు



విఎంఆర్డిఏ : ఉత్తరాంధ్ర మణిహారమైన విశాఖపట్నం రూపురేఖల్ని ఏడాది లోగా మార్చేస్తామని విఎంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం విఎంఆర్డిఏ కార్యలయం లో విఎంఆర్డిఏ కమిషనర్ కోటేశ్వర రావు తో కలసి ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి విఎంఆర్డిఏకు చెందిన రూ. 380 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన గావించారని, ఇది వుడా చరిత్ర లోనే గొప్పవిషయమని అన్నారు. విశాఖపట్నం అభివ ృద్ధికి ప్రభుత్వం కంకణం కట్టుకుందని, వారి ఆలోచనలకు అనుగుణంగా విఎంఆర్డిఏ అడుగులు వేస్తుందని అన్నారు. విఎంఆర్డిఏ పరిధిలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఈ ప్రణాళిక తోడ్పడుతుందని తెలిపారు.


శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం.. సింహాచలం.. విశాఖపట్నం జిల్లా,

ఆర్.సి.నెం టి1/4031/2019 తేది. 12.2019

ఫోన్: 2764949, సెల్ నెం. 9618566999

**టెండరు ప్రకటన**

శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి వారి దేవస్థానం, సింహాచలం, రవాణా విభాగమునకు చెందిన అశోక్ లేలాండ్ బస్సు ఛాసీస్ మోడల్ VK 16110D4R 222నకు పాసింజర్ సర్వీసుగా 50+1 సీటరునకు బస్సు బాడీ నిర్మాణమునకు అనుభవము గల బస్సు బాడీ కంపెనీల వారి నుండి తేది.08.01.2020న సీల్డు టెండర్లు కోరడమైనది.

మిగిలిన వివరములకు కార్యాలయ పనివేళలలో సంప్రదించవలెను.

సం/- ఎన్. ఆనంద్‌కుమార్
సహాయ కార్యనిర్వహణాధికారి



**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఎఎంసి/19-20/076**

1. మూడు సంవత్సరాల వ్యవధిలో ఎన్‌డి(వి) వద్ద ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా వివిధ బిల్డింగ్‌లు/ డిపార్టుమెంటులో ఇన్‌స్టాల్ చేయబడిన ఇంటర్‌కామ్ సిస్టమ్స్ మరియు డిజిటల్ సీల్డ్ టెండర్లు ఎఎంలో 30కి ఎన్‌ఓఎస్‌లో ఆహ్వానించబడ్డాయి.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **WWW.DEFPROC.GOV.IN** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 49,600/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. <u>ప్రి-బిడ్డు సమావేశం:</u> ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 06 జనవరి 20/1030 గం.లకు **ఎండిఎస్ విభాగం వద్ద** టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.

4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **18 జనవరి 20 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0222/1920** **డిజిఎమ్ (ఆర్‌పి)**



**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఎస్ఇఆర్/18-19/323**

1. నావల్ డాక్‌యార్డు వద్ద మూడు సంవత్సరాల పరిధిలో విశాఖపట్నం వద్ద ఎంవైయు డిపార్టుమెంటు యొక్క 6 కెఎల్ కెపాసిటీలు లిక్విడ్ నైట్రోజెన్ స్టోరేజ్ ట్యాంక్‌కు డిజిటల్ సీల్డ్ టెండర్ల ఇ-ప్రొక్యూర్‌మెంటు పద్ధతి ద్వారా నెం. 01 లో నియమించటానికి ఆహ్వానించబడింది.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **WWW.DEFPROC.GOV.IN** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 49,300/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. <u>ప్రి-బిడ్డు సమావేశం:</u> ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 06 జనవరి 20/1030 గం.లకు **ఎండిఎస్ విభాగం వద్ద** టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.

4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **18 జనవరి 20 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0223/1920** **డిజిఎమ్ (ఆర్‌పి)**

# విజయభాను సంపాదకీయం

## ఆందోళనకరంగా వాతావరణం

వాతావరణ మార్పు వల్ల వచ్చే భూగోళంపై మానవాళి నశించే ప్రమాదం పొంచి ఉన్నా, వివిధ దేశాలు ఇటీవల మాడ్రిడ్‌లో జరిగిన కాప్- 25 సమావేశంలో ఏకాభిప్రాయానికి రాలేకపోవడం ఆందోళనకరం. వాతావరణ మార్పును అరికట్టడం కోసం సాగిన ఈ చర్చలు శుక్రవారంతోనే ముగియాల్సింది. కానీ ఏదో ఒక ముందడుగు పడకపోతుందా అనే ఆశకొద్దీ రెండురోజులు పొడిగించారు. వాతావరణ మార్పుపై జరిగిన సమావేశాల్లోకెల్లా అత్యంత సుదీర్ఘ చర్చలివి, అయినా ఫలితం లేకపోయింది. ఏదో ఒరగబెట్టినట్టు మొక్కుబడిగా ఒక ప్రకటన విడుదల చేశారు. చరిత్రాత్మకమైన 2015 ప్యారిస్ ఒప్పంద లక్ష్యాలకు అనుగుణంగా గ్రీన్‌హౌజ్ గ్యాస్‌లను తగ్గించవలసిన తక్షణ అవసరం ఏర్పడ్డదని 200 దేశాలు తుది ప్రకటనలో పేర్కొన్నాయి. వాతావరణ మార్పు వల్ల బాధపడుతున్న పేద దేశాలను ఆదుకోవాలనే కంటి తుడుపు మాటలు కూడా ఈ ప్రకటనలో ఉన్నాయి. కానీ అందుకు నిధుల కేటాయింపు లేదు. తాము వచ్చే ఏడాది నాటికి ఏమేర గ్రీన్ హౌజ్ ఉద్గారాలలో కోత విధిస్తామనే హామీ అంతకన్నా లేదు. ప్యారిస్ ఒప్పందం కుదిరిన తరువాత నుంచి ఇప్పటి వరకు వాతావరణ మార్పునకు సంబంధించిన పరిశోధనలు భారీ ఎత్తున సాగాయి. ప్రపంచవ్యాప్తంగా వందలాది మంది శాస్త్రవేత్తలు భిన్న కోణాల్లో నిర్దిష్ట పరిశోధనలు చేసి భూగోళం వేడెక్కుతుండటం వల్ల జరిగే ప్రమాదాలను నిక్కచ్చిగా వెల్లడించారు. మానవాళి ఈ విపత్తు నుంచి బయటపడాలంటే ప్రపంచదేశాలు ప్యారిస్ ఒప్పందం లక్ష్యాలకు అనుగుణంగా నడక ప్రారంభించాలనీ, వచ్చే ఏడాది నాటికే తమ లక్ష్యాలవైపుగా చర్యలు తీసుకోవాలని శాస్త్రవేత్తలు కోరుతున్నారు. అయినా ఒక్క అడుగుకూడా ముందుకు పడకపోవడం శోచనీయం. వాతావరణ మార్పు చర్చల్లో ప్రధాన వివా దం కార్బన్‌ట్రేడింగ్‌పై జరుగుతున్నది. స్వచ్ఛ అభివృద్ధి విధానాలను అవలంబిస్తున్న దేశాలకు కార్బన్ క్రెడిట్స్ ఉంటాయి. కాలుష్యాన్ని వెలువరిస్తున్న పారిశ్రామిక దేశాలలోని సంస్థలు తమ ఉద్గారాలను తగ్గించుకోవాలె. అది సాధ్యం కాకపోతే కార్బన్ పన్ను చెల్లించాలె. అయితే ఇందుకు ప్రత్యామ్నాయంగా కార్బన్ క్రెడిట్ విధానానికి క్యోటో ఒప్పందం వెలుసుబాటు కల్పించింది. స్వచ్ఛ అభివృద్ధి విధానాలను అవలంబిస్తున్న దేశాలు పొందిన క్రెడిట్స్‌ను కొనుక్కోవడం ద్వారా ఆ మేరకు కాలుష్యకారక ఉత్పత్తులను కొనసాగించవచ్చు. తాము స్వచ్ఛ అభివృద్ధి విధానాలను అవలంబించుకోవడం ద్వారా పొందిన గత క్రెడిట్స్‌ను సొమ్ము చేసుకోవడానికి అనుమతించాలనే వర్ధమానదేశాల డిమాండ్‌ను పారిశ్రామిక దేశాలు అనుమతించడం లేదు. ప్యారిస్ ఒప్పందంలోని ఆరవ అధికరణం కింద ఉన్న ఈ అంశంపై ఏకాభిప్రాయం కుదురకపోవడంతో వాయిదా వేశారు. ఈ సమావేశాలలో కూడా ఈ వివాదం తెగలేదు. దీంతో కార్బన్ మార్కెట్స్‌కు సంబంధించిన చర్చలు వచ్చే ఏటికి వాయిదా పడ్డాయి. అయితే ఈ కార్బన్ క్రెడిట్ విధానమే లోప భూయిష్టమైనదనే వాదనలు ఉన్నాయి. కార్బన్ క్రెడిట్స్ కొనుక్కోవడం ద్వారా పారిశ్రామికదేశాలలోని సంస్థలు మరింత ఎక్కువగా ఉద్గారాలు వెలువరిస్తున్నాయి. మరోవైపు ఇతర దేశాలలో ఉద్గారాలు తగ్గుముఖం పట్టడం లేదు. అందువల్ల ప్రత్యామ్నాయమార్గాలు చూపకుండా గ్రీన్ హౌజ్ ఉద్గారాలను తగ్గించాలని నిర్దేశించడమే ఉత్తమ విధానం. గ్రీన్ హౌజ్ గ్యాసెస్ ఇప్పుడున్న రీతిలో వెలువడితే శతాబ్దాంతానికి భూగోళ వాతావరణం మూడు నుంచి నాలుగు డిగ్రీల మేర అదనంగా వేడెక్కుతుంది. ఇప్పటికే సముద్ర మట్టాలు పెరుగడం మొదలుకొని భయంకర తుఫానుల వంటి ప్రకృతి వైపరీత్యాలను చవి చూస్తున్నాం. భూగోళం ఇంకా వేడెక్కుతూ పోతే అనేక అరిష్టాలు దాపురిస్తాయి. అందువల్ల ఈ భూగోళ వాతావరణ మార్పును 1.5 డిగ్రీల దగ్గరనే కట్టడి చేయడానికే ఈ ప్రయత్నమంతా. బడుగుదేశాలు, పర్యావరణవేత్తలు ఇదే కోరుతున్నారు. కానీ అభివృద్ధి చెందిన దేశాలే సహకరించడం లేదు. వాతావరణ మార్పుకు కారణమైన వాయువులు వెలువరించింది పారిశ్రామిక దేశాలే. ఇంకా ఇప్పటికీ ఈ దేశాలే ప్రధాన కారణం. అందుకు బాధ్యత వహించి భారం వహించాలన్న ప్రతిపాదనను మాత్రం పారిశ్రామిక దేశాలు ఆమోదించడం లేదు. ప్రత్యేకించి అమెరికా మొండిగా వ్యవహరిస్తున్నది. అమెరికాతో అంటకాగుతున్న ఆస్ట్రేలియా, బ్రెజిల్, సౌదీ అరేబియా నాయకులు ఇదే బాట లో నడుస్తున్నారు. వాతావరణ మార్పును అరికట్టడానికి గత ఏడాదిగా చర్యలు తీసుకున్న దేశాలలో అమెరికా అట్టడుగున ఉండటం గమనార్హం. ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవిని స్వీకరించిన తరువాత పర్యావరణానికి విఘాతం కలిగే అనేక నిర్ణయాలు తీసుకున్నారు. ప్యారిస్ ఒప్పందం నుంచి వైదొలుగాలని నిర్ణయించారు. పారిశ్రామికదేశాలు సహకరించ నంత వరకు వాతావరణ చర్చలు ముందుకుపోవడం సాధ్యం కాదు. వాతావరణ మార్పు సమావేశాలు మళ్ళా వచ్చే ఏడాది బ్రిటన్‌లో గ్రాస్‌గోవ్ (స్కాట్‌లాండ్) నగరంలో జరుగుతాయి.

## జనవరి 5న రేలాకు పత్రితో అమ్మవారికి అధివాసము



విశాఖపట్నం : చల్లయ్యమ్మతోట యాత పాలెం గ్రామం, సబ్బవరం మండలం, విశాఖపట్నం జిల్లాలో 2020 జనవరి, 5వ తేదీన భువనేశ్వరి సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భువనేశ్వరి అమ్మవారికిరేలాకు వత్రితో అధివాసమును మనంగా ఆరాధనా పీఠంలో గల అమ్మవారి శిలా ప్రతిమకు రేలాకు వత్రితో అధివాస మహెూత్సవమును నిర్వ హిస్తున్నట్లు పీఠం మహర్షి ఓంకార ఋషి తెలిపారు. అమ్మవారికి పూజలు నిర్వహించే వారు వనువు కొమ్ములు, కొబ్బరి కాయలు, తులసి, వేప, మర్రి,రేగు,జామి, సీతాఫలాలు, వసువురంగు చీర, ఎరువు రంగు జాకెట్టు తదితర పూజాసామగ్రితో వచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఓంకార ఋషి కోరారు.

## భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో అధ్యక్షుల సమావేశం

### నూతన అధ్యక్షులుగా మేడపాటి రవీంద్ర రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో నగర అధ్యక్ష పదవికి నియామకం కొరకు కోర్ కమిటీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నగర పదాధికారులు మరియు డివిజన్ అధ్యక్షుల సమావేశం జరిగింది. విశాఖ నగర నూతన అధ్యక్షులుగా మేడపాటి రవీంద్ర రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి సైదారెడ్డి, నగర అధ్యక్షునిగా రవీంద్ర రెడ్డిని ప్రతిపాదించగా, మాజీ ఎమ్మెల్యే నగర ఎన్నికల రిటర్నింగ్ అధికారి మానేపల్లి అయ్యాజీ వేమా డి-ఫారం అందించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు అందరు నూతన అధ్యక్షునికి అభినందనలు తెలియ జేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, విశాఖ మాజీఎంపీ డా. కంభంపాటి హరిబాబు, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఎమ్మెల్సీ పివిఎన్.మాధవ్, రాష్ట్ర కార్యదర్శి సాగి కాశీవిశ్వనాథ రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె.సుహాసిని ఆనంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్‌విఎస్.ప్రకాష్ రెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి ఎ.కేశవ కాంత్, జె.మోదర్ యాదవ్ మరియు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్లాస్టిక్ నిషేధంపై జనసేన విస్తృత ప్రచారం



గోడపత్రికలను విడుదల చేస్తున్న జనసేన నాయకులు

నర్సీపట్నం : ప్లాస్టిక్ మానేస్తాం..నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలను వస్త్రంతో తయారైన సంచు లను మాత్రమే వాడుదామనే నినాదంతో గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయనున్నామని నర్సీ పట్నం నియోజకవర్గ జనసేన నాయకులు రాజాన వీరసూర్య చంద్ర అన్నారు. మంగళవారం నర్సీపట్నంలో నర్సీపట్నం, మాకవరపాలెం, నాతవరం, గొలుగొండ, నర్సీపట్నం గ్రామీణ నాయకుల సమక్షంలో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సూర్య చంద్ర మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల నిషేదంపై మార్పు మన నుంచే మొదలు కావాలన్నారు. ప్లాస్టిక్ నిషేదంపై ప్రజల్లో అవగాహన కల్పించే చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. తక్కువ మందం కలిగిన పాలిథిన్ కవర్లు మానవాళి మనుగడకు ముప్పుగా మారాయన్నారు. ఈ నూతన సంవత్సరానికి వినూత్నంగా ప్లాస్టిక్ మానేస్తాం నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తామనే నినాదంతో గ్రామాల్లో, నర్సీపట్నం మున్సిపాలిటీలో విస్తృత ప్రచారం చేస్తా మన్నారు. జనసేన సిద్ధాంతాలలో పర్యావరణాన్ని పరి రక్షించే అభివృద్ధి ప్రస్థానంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. పౌరులంతా తప్పనిసరిగా ప్రత్యామ్నాయ పద్ధతులు పాటించి పాలిథిన్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలన్నారు. వ్యాపారులు స్వచ్ఛందంగా పాలిథిన్ కవర్లు, గ్లాసులు విక్రయాలను ఆపేయాలని కోరారు. అందరూ సహకరించి ప్లాస్టిక్ రహిత నర్సీపట్నం నియోజక వర్గంగా గుర్తింపు తేవాలని కోరారు. 2020 నుండి ఎవరైనా పాలిథిన్ కవర్లు ఎవరి చేతిలో కనిపించినా జనసేన నాయకులు అవగాహన కల్పించి వస్త్రంతో తయారైన సంచులను మాత్రమే వాడాలని సూచించాలన్నారు. ప్లాస్టిక్ వలనే కలిగే అనర్థాలను వివరించాలన్నారు. ఈ కార్య క్రమంలో పూడి చక్రవర్తి, కె.కళ్యాణ్, పోతురాజు, ఎం.భాస్కర్, గుడివాడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్న ఆలయంలో త్వరలో తులాభారం ప్రారంభం



సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో త్వరలో స్వామి వారి భక్తులు మ్రొక్కులు తీర్చుకోవడానికి స్టీల్ తో తులాభారం (కాటా)నుదాతల సహకారంతో సిద్ధం చేశారు దీనిని మంగళవారం ఈఓ ఎం.వెంకటేశ్వరరావు మీడియా ప్రతినిధులకు చూపించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ప్రముఖులు చేతులు మీదుగా ప్రారంభిస్తామని స్వామివారికి భక్తులు నగదు బెల్లం పంచదార కాయగూరలు బియ్యం మొదలగు వస్తువులతో తులా భారం మ్రొక్కు తీర్చుకోవచ్చని దీనికి సంబంధించి అందరితో చర్చించి భక్తులకు అనుగుణంగా ఈ కార్యక్రమం చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానాచర్యులు టీపీ రాజగోపాల్ పీ ఆర్ ఓ తులారాము జైమిని తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు స్వచ్ఛ సర్వేక్షణ 2020లో భాగస్వాములు కావాలి

### జోన్-3 కమిషనర్ వెంకటేశ్వర్లు



విశాఖపట్నం : ప్రజలు స్వచ్ఛ సర్వేక్షణ 2020లో భాగస్వాములు కావాలని జోన్-3 కమిషనర్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. జివియంసి 19వవార్డు రెడ్నం గార్డెన్స్, శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ బృందం పర్యటించే సమయంలో వారు అడిగే 7 ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పి విశాఖకు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. స్కూల్ పిల్లలకు 7 ప్రశ్నలుపై అవగాహన కల్పించారు. ఈ పర్యటనలో పాల్గొన్న జోనల్ కమిషనర్ జోన్-3, శానిటరీ సూపర్‌వైజర్ డేవిడ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీనివాస్, శానిటరీ మేస్త్రీ ఎస్.అప్పలరాజు, స్కూల్ మేనేజ్‌మెంట్ పిల్లలు, శానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ సంస్థల సిబ్బందికి యూనిఫారం అందిస్తున్న ఈవో, చైర్మెన్



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో మంగళవారం నూతన సెక్యూరిటీ సంస్థల సిబ్బందికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు,చైర్మెన్ ఐ.వి.రోహిత్ లు నూతన యూనిఫారం దుస్తులను పంపిణీ చేశారు.

## ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంను సందర్శించిన మంత్రి గంటా



విశాఖపట్నం : గౌరవ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు మంగళవారం 12వ వార్డు ఎన్జీవోస్ కాలనీ నందు గల ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ పర్యటనలో ఆరోగ్య కేంద్రంలో అమలవుతున్న వైద్య సేవల గురించి సంబంధిత అధికారులు నుంచి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా వైద్య సేవల అమలు గురించి ఆరోగ్య కేంద్రమునకు వచ్చిన పేషెంట్లు అడిగి వివరాలు తెలుసుకున్నారు మరియు ఆన్లైన్ వైద్య సేవలు అమలు విధానం తెలుసుకొనుటకు పేషెంట్ కి సంబంధించిన వివరాలను ఆన్లైన్లో అందుబాటులో ఉన్న డాక్టర్ హసీనా షేక్ గారి నుంచి టెలీ మెడిసిన్ ద్వారా పేషెంట్ యొక్క వ్యాధికి సంబంధించిన వివరాలు ను అడిగి తెలుసుకున్నారు . వైద్య ఆరోగ్య కేంద్రం మరమ్మతులు నిమిత్తం మంజూరైన నిధులు ఆరు లక్షల రూపాయల అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ విజయ్ బాబు గారు ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు గారు మాజీ కార్పొరేటర్ ముక్క ముత్యాల నాయుడు గారు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ,జీవీఎంసీ అధికారులు, నియోజకవర్గ ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

### పలువురికి పదోన్నతులు





విశాఖసిటీ : నగర కాంగ్రెస్‌పార్టీలో వివిధ పార్టీల నుండి యూత్ కమిటీ ఆధ్వర్యంలో భారీగా చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమానికి నగర అధ్యక్షులు సంకు వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. నగర పార్టీలోని యూత్ కమిటీలో సిటీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా మణికంఠ నియమితులయ్యారు. సిటీ జనరల్ సెక్రటరీలుగా ఎఆర్.రెహమాన్, మల్లా శివ, ఈస్ట్ అసెంబ్లీ ప్రెసిడెంట్‌గా కె.శంకర్‌ను నియమింపబడ్డారు. వీరికి నియామక పత్రాలను రాష్ట్ర అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, నగర అధ్యక్షులు సంకు వెంకటేశ్వరరావులు అందజేశారు. అనంతరం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు సంకు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీలో చేరికలు ప్రారంభమయ్యాయని, ఇదే స్ఫూర్తితో మరింతగా పార్టీ అభివృద్ధికి కృషి చేసి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజల పక్షాన నిలబడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి మెంబర్ వేగి వెంకటేష్, గాజువాక ఇన్‌ఛార్జి జి.సుబ్బారావు, ఈస్ట్ అసెంబ్లీ ఇన్‌ఛార్జి గుత్తుల శ్రీను, ఏపీ స్టేట్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ లక్కరాజు రామారావు, ఏపీ స్టేట్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శివకుమార్, వైజాగ్ డిస్ట్రిక్ట్ యూత్ ప్రెసిడెంట్ లక్కరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రజలు అందరూ స్వాగతిస్తున్నారు



విశాఖసిటీ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ధ్యాయం మొదలైందని ఆంధ్ర ప్రదేశ్ మత్స్యకార యువజన సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ అన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం వలన వెనుకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమ ప్రాంతాలు సమగ్ర అభివ ృద్ధి చెందడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని ప్రకటించడానికి ముందు చంద్రబాబు నాయుడు అతని బినామీలతో విజయవాడ చుట్టుపక్కల భూములన్నీ కొనిపించి ఆ తర్వాత అమరావతి ని రాజధానిగా ప్రకటించి రియల్ ఎస్టేట్ మాఫియా చేసి ప్రజా ధనాన్ని కొల్ల గొట్టాడు, ప్రకటించిన రాజ ధానిని కూడా ఏ విధమైన ప్రణాళిక లేకుండా కేవలం మ్యాపులు, డ్రాయింగులుకు మాత్రమే పరిమితం చేసి అన్ని తాత్కాలిక నాసిరకం భవనాలు నిర్మించి అతని సొంత ఎల్లో మీడియా ద్వారా, రాష్ట్రమంతా బ్రహ్మాండమైన అభివ ృద్ధి చెంది పోతుందని ఒక విష ప్రచారం చేసి ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేశారని ఈ సందర్భంగా తెలిపారు. పర్యాటకంగా పారిశ్రామికంగా అభివ ృద్ధి చెందిన వలసిన విశాఖ నగరం చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాల వలన అభివృద్ధికి ఆమడ దూరం లో ఉండి పోయిందని అన్నారు. శాసనసభలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటన తర్వాత రాష్ట్ర ప్రజలందరి లో రాష్ట్ర అభివృద్ధిపై నమ్మకాలు పెరిగాయని, ఉత్తరాంధ్ర వలసలు తగ్గి వలస వెళ్లిన ప్రజ లందరూ కూడా స్వగ్రామానికి తిరిగి వచ్చే సమయం ఉందని,విశాఖపట్నం విజయనగరం జిల్లాలు, హైదరాబాద్ సికింద్రా బాద్ మాదిరిగా జంట నగరా లుగా అభివృద్ధి చెందే అవకాశం ముఖ్యమంత్రి జగన్ తీసుకున్న నిర్ణయం వల్ల ఏర్పడిందని జానకిరామ్ అన్నారు.అభివృద్ధిని ఒకేచోట కేంద్రీ కరించిన గత పాలకుల తప్పిదా లను ముఖ్యమంత్రి సరి చేస్తూ తీసుకున్న రాష్ట్ర రాజధాని వికేంద్రీకరణ నిర్ణయం, రాష్ట్ర ప్రజలందరి స్వాగతిస్తున్నారని, కర్నూలులో జ్యుడీషియల్ క్యాపి టల్, అమరావతి లో లెజిస్లేటివ్ క్యాపిటల్, విశాఖపట్నంలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ఏర్పాటు చేయడాన్ని అన్ని పార్టీలకు చెందిన నాయకులు, మేధావులు సైతం స్వాగతిస్తున్నారని తెలిపారు. పరిపాలనా రాజధానిగా విశాఖపట్నం ఏర్పాటు చేయడం వల్ల పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని, దానితో పాటుగా ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీలు, మల్టీ నేషనల్ కంపెనీలు విశాఖపట్నం లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చే అవ కాశం ఎక్కువగా ఉందని దాని ద్వారా స్థానికులకు ఉపాధి అవ కాశాలు ఎక్కువగా ఉండి, ఉత్తరాంధ్ర నుంచి వలసలు తగ్గు తాయని తెలియజేస్తూ, ఈ సందర్భంగా సాహసోపేత నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి జానకిరామ్ ధన్యవాదాలు తెలియజేశారు.

# జర్నలిస్టులు నిరంతర శ్రామికులు

## - రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర - ఘనంగా వీజేఎఫ్ నూతన సంవత్సర వేడుకలు



విశాఖపట్నం: సమాజ ప్రగతిలో జర్నలిస్టులు నిరంతర శ్రామికులుగా ఎనలేని సేవలు అందిస్తున్నారని, రాష్ట్రాభివృద్ధిలో వారి పాత్ర అత్యంత ప్రశంసనీయమని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి. సత్య నారాయణ కొనియాడారు.వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం సీతమ్మ ధార వినోద వేదికలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ ఎం.వి.వి. ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విశాఖ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషిచేస్తుందన్నారు. విశాఖను పరి పాలనా రాజధానిగా ముఖ్యమంత్రి ప్రకటిం చడంతో ఈ నగరం మరింత శరవేగంగా అభివృద్ధి చెందనుందన్నారు. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం పోయే పరిస్థితి త్వరలోనే రానుందన్నారు. గౌరవ అతిథిగా హాజరైన గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ తన అభివృద్ధిలో జర్నలిస్టుల సహకారం మరువలేనిదన్నారు. అధికారంతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజల మధ్యే వుండడం వలనే పవన్ కల్యాన్ వంటి వారిపై సులభంగా విజయం సాధించగలిగానన్నారు.విశాఖ అభివృద్ధిలో తాను శక్తివంచన లేకుండా పాటుపడతానన్నారు.ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్. దుర్గారావు మాట్లాడుతూ అందరి సహకారంతోనే అనేక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. విద్య,వైద్యంతో పాటు అన్ని పండగలు క్రమం తప్పకుండా నిర్వహించగలుగుతున్నామన్నారు. ఎం.పీ ఎంవీవీ, ఎమ్మెల్యే నాగిరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం నాయకులు వంశీరెడ్డి,ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కొయ్య ప్రసాదరెడ్డి, పక్కి దివాకర్, సతీష్ వర్మ,మహిళా విభాగం పార్లమెంట్ అధ్యక్షురాలు పీలా వెంకటలక్ష్మీ తదితరులు చేతులు మీదుగా నూతన సంవత్సర కేలండర్, డైరీ ఆవిష్కరించారు.వీజేఎఫ్ ఉపాధ్యక్షులు ఆర్.నాగరాజు పట్నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. నూతన సంవత్సరం,సంక్రాంతి పర్వదినాలు ప్రతిబింబించే విధంగా ఈ సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి. వీజేఎఫ్ ఉపాధ్యక్షులు టి. నానాజీ, కోశాధికారి పీఎన్ మూర్తి, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గ సభ్యులు దొండా గిరిబాబు, ఇరోతి ఈశ్వరరావు, ఎంఎస్ఆర్ ప్రసాద్,వరలక్ష్మీ, శేఖర్‌మంత్రి, మాధవరావు, గయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసిన మంత్రి అవంతీ



భీమునిపట్నం: రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు భీమిలి నియోజకవర్గంలో మంగళవారం పలు అభివృద్ధి పనులపై శంకుస్థాపన చేశారు.స్థానిక తోట వీధి, అప్పికొండ వీధి, నేరల్లవలస కాలనీలో సుమారు రూ.34.70 లక్షలతో సి.సి రోడ్లు మరియు కాలువ నిర్మాణ పనులను మరియు రూ.42.85 లక్షలతో కృష్ణా కాలనీ, మామిడిపాలెం, గొల్లలపాలెం సి.సి రోడ్లు మరియు కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి అవంతీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన రెడ్డి అమలు చేయనున్న అమ్మఒడి, పించన్లు, నిరుపేదలకు పక్క గృహాలు, వంటి నవరత్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద ప్రజలు సుఖమే కోరుకుంటూ అంచె లంచెలుగా మద్యపాన నిషేదం చేపట్టారని, ప్రజలు అవినీతి బారినపడకుండా అవినీతి లేని రాష్ట్రంగా తీర్చి దిద్దేందుకు తగు చర్యలు చేపడు తున్నామని పేర్కొన్నారు. రాబోయే జి.వి.ఎం.సి ఎన్నికలలో వైసిపిని గెలిపించాలన్నారు. ఇందుకు కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి భీమిలి జోనల్ కమీషనర్ గోవింద రావు,ఎం ఆర్ ఓ ఈశ్వరరావు, వై.సి.పి నాయకులు పెదబాబు,మాజీ ఎంపిపి గాడు వెంకటప్పడు, జీరు వెంకటరెడ్డి, పి.ఎర్రయ్యరెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు, వార్డ్ నాయుకులు అప్పికొండ అప్పల నాయుడు, బోని. సంజీవరావు, అప్పారావు, కె.నాగేంద్ర, సంజీవ రావు, సిహెచ్. గౌరి నాయుడు, ప్రకాష్, వాసుపల్లి. కొండబాబు, గుండాసు.మదు నాయుడు, పాసి సౌర్ణలత, ప్రమీల పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా న్యూ ఇయర్ సంబరాలు




విశాఖపట్నం : అర్బన్-11 ప్రాజెక్ట్, మద్దిలపాలెం సెక్టారులో గల కెఆర్ఎం కాలనీ-1 అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా న్యూ ఇయర్ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీసాయి సరిగమప దైవాలయం అధ్యక్షులు హర్షవల్లీ కుటుంబసభ్యులు జ్యోతి పిల్లలకు పలకలు, పుస్తకాలు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యకర్త ఆర్.సుబ్బలక్ష్మి మాట్లాడుతూ బడి మానివేతను తగ్గించుటకు, అంగన్‌వాడీల బలోపేతానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాలండర్ ఆవిష్కరించిన మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు




భీమునిపట్నం : రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఎస్.టి.యు.ఎ.పి డైరీ అనుబంధంను క్యాంపు కార్యాలయం లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ డైరీ ఉపాధ్యాయులకు చాలా ఉపయోగకరమైనది అని కొనియాడారు. ఉపాధ్యాయ సమస్యలు సెక్రెటరీ ఎఫ్.ఎ.ఎఫ్. టి.ఓ.చైర్మన్ ఇమంది పైడిరాజు ఉపాధ్యాయుల సమ స్యలు ప్రస్తావించంగా సాను కూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.యు. ఎ.పి.సెక్రటరీ ఎస్.డి,బాబూలాల్, ఆర్.సన్యాసిరావు, భీమిలి ఎస్.టి.యు.ఎ.పి.అధ్యక్షుడు చెట్టి సింహాచలం, మాస్టర్లు వెంకటరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

# లక్ష్యాన్ని మించి ధాన్యం సేకరించాలి : సంయుక్త కలెక్టర్ ఎల్. శివశంకర్



విశాఖపట్నం : జిల్లాలో లక్ష్యాన్ని మించి ధాన్యం సేకరణ చేయాలని సంయుక్త కలెక్టర్ ఎల్. శివ శంకర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తన ఛాంబర్లో నిర్వహించిన జిల్లా ధాన్య సేకరణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 55 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ధాన్యాన్ని మర ఆడించే 34 బియ్యం మిల్లులకు లైసెన్సులు మంజూరు చేశామన్నారు. ధాన్యం కొనుగోలు రవాణాలో రైతులకు ఎటువంటి ఇబ్బం దులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మిల్లుల డీలర్లు వ్యక్తం చేసినసమస్యల పై సానుకూలంగా నిర్ణయం తీసుకోవడం జరుగు తుందని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా సరఫరా అధికారులు కె.నిర్మల భాయి, ఆర్.శివప్రసాద్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి వెంకట రమణ, వ్యవసాయ, సహకార బ్యాంకు అధికారులు, వాట్సఅప్ బియ్యం మిల్లుల డీలర్లు పాల్గొన్నారు.

# వియంఆర్డిఏ పెరెస్పెక్టివ్ ప్లాన్ పై సమీక్ష

## మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వరరావు



వియంఆర్డిఏ : వియంఆర్డిఏ ద్వారా చేపట్టనున్న ద ృక్పధ ప్రణాళిక (పెరెస్పెక్టివ్ ప్లాన్) పై ఈ జనవరి 2 తేదీన ఉదయం 10.30 నుండి 12.30 వరకు ప్రజా ప్రతినిధులతోనూ, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 4.30 గంటల వరకు అనుబంధ శాఖల (లైన్ డిపార్ట్మెంట్స్) అధికారులతోనూ సమీక్ష సంవేశం నిర్వహించ నున్నట్లు వియంఆర్డిఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యలయంలో కన్సల్టెంట్ తయారు చేసిన పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించడం జరుగుతుందని అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరై విశాఖ సమగ్రాభివృద్ధికి నిర్మాణాత్మకమైన సలహాలను, సూచనలను అందజేయాలని కోరారు. వియంఆర్డిఏ పరిధి లో శ్రీకాకుళమ్ జిల్లాలో 11 మండలాలు, విజియనగరం జిల్లాలో 16 మండ లాలు, విశాఖపట్నం జిల్లాలో 19 మండలాలకు సంబం ధించిన 6501.65 చ.కి.మీ ల విస్తీర్ణం లో 1312 గ్రామాలను కవర్ చేస్తూ ఈ పెరెస్పెక్టివ్ ప్లాన్ తయారు చేయడం జరిగిందని అన్నారు. ఈ పెరెస్పెక్టివ్ ప్లాన్ ఫర్ 2051 నందు ప్రాంతీయ వృద్ధి వ్యూహాలు, ఆర్థిక వృద్ధి వ్యూహాలు, విస్తృత జనాభా అంచనా-విస్తరణ, విస్తృత నిర్మాణ ప్రణాళిక, రవాణా వ్యూహాలు, వనరుల పరిరక్షణ, తీర ప్రాంత జోన్ నిబంధనలు, విపతుల నిర్వహణ వ్యూహాలు, కార్యా చరణ ప్రణాళికల ద్వారా భవిష్యత్తు అభివ ృద్ధిని చూపే తదితర అంశాలు ఉంటాయన్నారు. ఈ సమీక్ష సమా వేశానికి ఉదయం అధికారులు, మధ్యాహ్నం ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

# విశాఖనగర ప్రజలు స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సహకరించండి

- స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ల సౌజన్యంతో ప్రజలలో అవగాహన కల్పన
- నివాసిత సంక్షేమ సంఘాల ద్వారా విస్తృతమైన ప్రచారం
- కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం : జనవరిలో జరుగనున్న స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రజల అభిప్రాయం, సహకారం ద్వారా విశాఖనగరానికి ఉత్తమ స్థానం సాధించగలమని జివియంసి కమిషనర్ డా.జి.సృజన అన్నారు. మంగళవారం జివియంసి సమావేశమమదిరంలో స్వచ్ఛ విశాఖ అంబాసిడర్లు, నివాసిత సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కలసి స్వచ్ఛ సర్వేక్షణ్ కొరకు ప్రజలలో అవగాహన కల్పించుటకు చేయవలసిన కార్యక్రమాలపై కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ కు జివియంసి యంత్రాంగం అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తుందని అందుకు ప్రజల సహకారమే చాలా అవసరమని అన్నారు. ముఖ్యంగా జరుగబోయే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో వివిధ సదుపాయాల ద్వారా అడగబోయే ఏడు ప్రశ్నలకు నగర అభివృద్ధి దృష్ట్యా విశాఖ పౌరులందరూ సానుకూల సమాధానాలు తెలపాలన్నారు. నగరంలో స్మార్ట్ ఫోన్‌లున్న వారందరూ స్వచ్ఛతా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని అపరిశుభ్ర సమస్యలను పరిష్కరించుకోవడం ద్వారా ఈ సర్వేక్షణ్‌కు సహకరించిన వారవుతారన్నారు. మన నగర జనాభాలో తప్పకుండా 5 శాతం ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మార్కులుంటాయన్నారు. ఈ సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షణ్ 2020లో (గార్బేజి ఫ్రీ సిటీ) చెత్త రహిత నగర స్థాయి 5 స్టార్ రేటింగునకు, (ఓడిఎఫ్) బహిరంగ మల, మూత్ర నగర స్థాయినకు జివియంసి అన్ని రకాలుగా పోటీకి సిద్ద బడుతుందన్నారు. అందుకు నివాసిత సంక్షేమ సంఘాలు, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్లు ద్వారా ప్రజలలో అవగాహన కల్పించాలని స్వచ్ఛ అంబాసిడర్లను, ఆర్.డబ్ల్యూ.ఏ ప్రతినిధులను కోరారు. అన్ని కాలేజీలలొ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయుటకు సహకరించాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించినా, విక్రయించినా, బహిరంగ మూత్ర విసర్జన చేస్తే జరిమాన విధించడం జరుగుతుందన్నారు. నగరంలో ప్రతి ఇంటి నుండి తడి-పొడి చెత్తను 90 శాతం వరకు సేకరిస్తున్నామన్నారు. ప్రజల సహకారంతో శతశాతం సేకరించుటకు కృషి చేస్తున్నామన్నారు.అనంతరం స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ల కన్వీనర్ ప్రొ బాలమోహన్‌దాస్ మాట్లాడుతూ సిమగిల్ యూజ్ ప్లాస్టిక్‌నకు పుర్తిగా స్వస్తి పలకాలంటే అన్ని కాలేజిలలోను, ఎన్.జి.ఓలతోను, కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యంతో మెగా బీచ్ క్లీన్ అప్ డ్రైఖీ అవగాహన కార్యక్రమాలకు ప్రత్యేక కార్యాచరణ చేపడతామన్నారు. ప్రతి వారం జోనల్ కో ఆర్డినేషన్ మీటింగ్ జోనల్ అధికారులతో కలసి ఏర్పాటు చేయాలని కమిషనర్‌ను కోరారు. పాండు రంగాపురం నివాసిత సంక్షేమ సమఘం ప్రతినిధి మాట్లాడుతూ ప్రతి ఇంటిలో అవగాహన మార్పు రావాలని, జివియంసి సిబ్బందికి సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డా.వి.సన్యాసిరావు, సి.ఎం.ఓ.హెచ్ డా.కె.ఎస్.ఎల్.జి శాస్త్రి, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్లు ప్రొ.బాలమోహన్‌దాస్, ప్రొ. జిఎస్ఎన్ రాజు, డా.షిరీన్ రెహమాన్, వి.వి.రమణమూర్తి, డా.ఎస్.వి.ఆదినారయణ రావు, ఉదయ్ షిర్‌నామె, జీజా వల్సరాజ్, ఏపి పెర్వాస్ ప్రతినిధులు కె.ఎస్.ఆర్ మూర్తి, దుర్గాప్రసాద్, రమణరావు తదితరులు పాల్గొన్నారు. చేపట్టాలని సూచించారు. అనంతరం స్వచ్ఛ విశాఖ అంబా సిడర్లు, ఆర్.డబ్ల్యూ.ఏ ప్రతినిధులు మాట్లాడుతూ జనవరి 4 నుండి 31 వరకు జరుగనున్న స్వచ్ఛ సర్వేక్షణ్ కు జోనల్ పరిధిలో అన్ని ఆర్.డబ్ల్యూ.ఏ లతోను, కాలేజిల లోను, వార్డులలోను, కాలనీల లోను అవగాహన కార్యక్రమాలు జోనల్ కమిషనర్ల సహాయంతో చేపడతానన్నారు. సిటిజన్ ఫీడ్ బ్యాక్, స్వచ్ఛతా యాప్ డౌన్‌లోడ్



14 వార్డు వైస్సార్సీపీ నాయకుడు మజ్జి ఉమా మహేశ్వర రెడ్డి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలకు వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు ముఖ్యఅతిథి గా పాల్గొని కేక్ కట్చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పూలబుకె ఇచ్చి శాలువాతో సత్కరించారు.



శ్రీకాకుళం విజేత హోటల్ లో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి ధర్మాన క్రృష్ణదాస్, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, శాసనసభ్యులు ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు, కళావతి, కంబాల జోగులు, గొర్లె కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల చైతన్యమే దేశాభివృద్ధికి మూలం




సింథియా/ములగాడ: బాలల చైతన్యమే దేశాభివృద్ధికి మూలమని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.వి.యన్.భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, యూనిసెఫ్ సంయుక్త ఆధ్వర్యంలో కౌమార బాలల సాధికారత కార్యక్రమా లలో భాగంగా మంగళవారం శ్రీహరి పురం సరస్వతి విద్యా విహార్ పాఠశాలలో, భాష్యం స్కూల్లో 7, 8, 9వతరగతి విద్యార్ధులకు పీర్‌లీడర్లు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ..కౌమార ప్రాయంలో ఎదుగుదలలో వచ్చే మార్పులపై బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమరవాణా, బాలలపై జరుగుతున్న హింస మొదలైన అంశాలపై పీర్‌లీడర్లు అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు. అనంతరం అవగాహన కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్ధులకు పీర్‌లీడర్లు బహుమతులను అందజేసారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి సమన్వయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సరస్వతి స్కూలు ప్రిన్సిపాల్ అంగరాజు, ఎకడమిక్ కో-ఆర్డినేటర్ ఎ.పృధ్వీరాజ్, భాష్యం స్కూలు ప్రిన్సిపాల్ డి.అరుణ్‌కుమార్, హెడ్ మిస్ట్రెస్ ఎస్.నాగజ్యోతి అధిక సంఖ్యలో విద్యార్ధులు పాల్గొన్నారు.






# ప్రముఖ సినీహిరో మంచు విష్ణువర్ధన్‌బాబుకు ఘనంగా విడ్కోలు



గాజువాక: హిరో మోహన్‌బాబు కుమారుడు యువహీరో మంచువిష్ణువర్ధన్ బాబుకు గాజువాక స్టీల్‌సిటీ యం.వి.యం ఫ్యాన్స్ అధ్యక్షులు గొడబ రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా విడ్కోలు పలికారు. నగరంలో ఒక హోటల్‌లో జరిగే ప్రవేటు కార్యక్రమానికి హాజరైన మంచువిష్ణువర్ధన్‌బాబును ఆయన అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛానిచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం తిరుగు ప్రయాణంలో ఆయనకు ఘనంగా విడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మంచువిష్ణువర్ధన్ బాబు మాట్లాడుతూ తాను ఎప్పుడు విశాఖ విచ్చేసిన అభిమానులు తనవేంటే ఉంటున్నారని, ఇది చాలా ఆనందాన్నిస్తుందని అన్నారు. ఏపీలో జరుగుతున్న పరిణామాలపై స్పందిస్తూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న ఏపీలో మూడు రాజధానుల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని,విశాఖలో పరిపాలన రాజధాని ఏర్పాటు వలన ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ సమస్య తీరుతుందని, అలాగే ఎప్పటినుంచో వెనుకబడిఉన్న ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంల అభివృద్ధికళ నెరవేరుతుందన్నారు. తక్కువకాలంలో ప్రజలకు అవసరమగు సంక్షేమ పథకాలను అవలంభిస్తూ , అవినీతి రహిత పాలననందిస్తున్న ఏపీ సి.యం. జగన్‌మోహన్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాల వలన బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు లోహిత్, బాలు, రమేష్,మూర్తి, శ్రీనివాస్, రవిశంకర్, నాగరాజు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై దాడి

## 18మంది అరెస్టు..రూ.2లక్షలు స్వాధీనం



కాకినాడ : తూర్పుగోదావరి జిల్లా రంగంపేట , బిక్కవోలు తదితర మండలాల పరిధిలో అనధికారికంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడి చేసి 18 మందిని అరెస్టు చేయడం జరిగిందని వారి వద్ద నుండి రూ.237947ల నగదు,18 సెల్ ఫోన్‌లు ఒక కారు, 6మోటారు సైకిలళ్ళు స్వాధీనం చేసుకోవడం జరిగిందని కాకినాడ క్రైం డిఎస్పీ వి.భీమారావు తెలిపారు.మంగళవారం కాకినాడ త్రీటౌన్ సీసీఎస్ నందు పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిక్కవోలు మండలం కొమరిపాలెంకు చెందిన తేతలి సుబ్బారెడ్డి అనధికారికంగా పేకాట శిబిరం నిర్వహిస్తున్నాడని వచ్చిన సమాచారం మేరకు మంగళవారం దాడులు చేసి నిందితులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. పేకాట ఆడుతున్న18 మందిని అరెస్టు చేసామని యువత, ప్రజలు చెడుబాటన పట్టకుండా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని, నిందితులను కోర్టుకు హాజరు పరుస్తామన్నారు. ప్రజలు నిషేధిత వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో పెద్దాపురం సిఐ వి. శ్రీనివాసు, కాకినాడ సీసీఎస్ సిఐ ఏ.శ్రీనివాసరావు,రంగంపేట ఎస్సై సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఐ.బ్యాంక్‌కు నేత్ర దానం

అమలాపురం,: అంబాజీపేట మండలం కె.పెదపూడికి చెందిన వాండ్రపు భాస్కరనారాయణమ్మ (94) మృతిచిందగా వారి కుమారులు,కుమార్తెలు కోన సీమ ఐ బ్యాంక్‌కు తమ తల్లి నేత్రాలను దానంచేసారు,

అలాగే అమలాపురం రూరల్ ఇందుపల్లి కి చెందిన కాంపాటి అమ్మిరాజు బార్య నాగలక్ష్మీ (68) మరణించగా వారి కుటుంభసభ్యులు అమెనేత్రా లను కోనసీమ ఐ బ్యాంక్‌కు బహుకరించారు. వీరినేత్రాలను ఐబ్యాంక్ టెక్నీషన్ కె.స్వర్ణలత సేకరించారు.

# ఆంధ్ర రాష్ట్రానికి మేలు జరగాలి

**-అతిరుద్ర లక్ష చండీయాగం పూర్ణాహుతి కార్యక్రమంలో విశాఖ శ్రీ శారద పీఠాదిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి**



విశాఖపట్నం : గ్రహ కూటమి ద్వారా ఉత్పన్నమయ్యే నష్ట నివారణకు చేసిన ఈ యాగం వల్ల పస్తుత కాలంలో ఆంధ్ర రాష్ట్రానికి మేలు జరగాలని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర మహాస్వామి కోరారు. పీఠం ఆవరణలో ఐదు రోజులు పాటు అత్యంత వైభవో పేతంగా నిర్వహించిన అతిరుద్ర లక్ష చండీ యాగం సందర్భంగా పూర్ణాహుతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారు అనుగ్రహభాషనం చేస్తూభారత దేశాన్ని చతుర్గహ, షష్టగ్రహ కూటములు పట్టిపీడిస్తున్న ఈ సమయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రాలకు చెందిన నిష్ణాతులైన పండితులతో ఈ యాగం చేయడం ద్వారా తెలుగు ప్రజలకు మేలు జరగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. అదే సమయంలో ముఖ్యమంగా రాష్ట్రానికి ఎటువంటి ఉపద్రవాలు ఎదురు కాకుండా అభివ ృద్ధిలో ముందుకు దూసుకుపోవాలని కఠోర నియమాలతో. అద్భుతంగా ఈ యజ్ఞాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. అంతకు ముందు మేలతాళాలు, వేద మంత్రోచ్చారణ మధ్య రుద్రగుండంలో అతిరుద్ర యాగం పూర్ణాహుతి, లక్ష చండీ యాగం పూర్ణాహుతి విడివిడిగా నిర్వహించారు. 108 రకాలు విశేష వనమూలికలు, సుగంధ ద్రవ్యాలు, పట్టువస్త్రములు, గంధపు చెక్కలు, శక్తి మేరకు విశేషంగా వినియోగించారు. దేవదాయ ధర్మాదాయ శాఖ అర్చక ట్రైనింగ్ అకాడమి డైరెక్టర్ మరియు పీఠం ఆస్థాన పండితులు శ్రీ క ృష్ణశర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, గురుపూజ, పుణ్యాహవచనం చేసి 5500వ ఆవ ృతుల నమకం, ఆరులక్షల చండీనవావర్ణం, సప్తశతి హెమం పూర్తి చేసారు. అనంతరం రాజ్యసభ సభ్యుడు డాఎం టి.సుబ్బరామిరెడ్డికి ఐదు రోజులుగా పూజించిన కలశాలతో అవాబృత స్నానం చేయించారు. ఈ కార్యక్రమంలో వి.ఎమ్. ఆర్.డి.ఏ చైర్మన్ శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస్ తో పాటు అధిక సంఖ్యలో భక్తులు హెరీమాన్ని పూర్ణాహుతిని చూసేందుకు తరలివచ్చారు.

అతిరుద్ర, లక్షచండీయాగములు, ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకొని విశాఖ శ్రీ శారదాపీఠం యొక్క క్యాలెండర్‌ను విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు ఆవిష్కరించారు.

# విశాఖ వ్యాలీ రహదారి పనులను త్వరగా పూర్తి చేయాలి

**- ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన మూడో రోజునే పనులు ప్రారంభం -విఎంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు**



విశాఖపట్నం : విశాఖ వ్యాలీ రహదారి పనులను త్వరగా పూర్తి చేయాలని విఎంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు తెలిపారు. మంగళ వారం రహదారి పనులను పూజ చేసి కమి షనర్ కోటేశ్వరరావుతో కలసి రహదారి పనులను ఆయన ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన మూడో రోజునే పనులు ప్రారంభించామని, త్వరగా పూర్తి చేయాలని ఈ రహదారి ప్రారంభా నికి ముఖ్యమంత్రిగార్ని ఆహ్వానిస్తామని అధికారు లకు, గుత్తేదారుకు సూచించారు. ఎన్.హెచ్. 16 నుండి బీచ్ రోడ్ వరకు 1.60 కి.మీ. పొడవుగాల రహదారిని రూ.5.93 కోట్ల తో 60 అడుగుల వెడల్పు గల రోడ్డుకు పరిపాలనాపరమైన అనుమతులు ఆగష్టు నెలలోనే వచ్చాయి. రోడ్ విస్తరణ వల్ల నష్టబోతున్న విశాఖ వ్యాలి స్కూల్ తరగతి గదుల నిర్మాణానికి రూ. 144 లక్షలు, టాయ్లెట్ల నిర్మాణానికి 39 లక్షలు, జువనైల్ హెూం, ఫుడ్ క్రాఫ్ట్ ఇన్స్టిట్యూట్ గదుల కట్టడానికి 58.50 లక్షలు ఖర్చు చేయడం జరుగుతోందని, మొత్తంగా రహదారి, నష్టపరిహార పనులకు మొత్తం రూ. 834.50 లక్షల రూపాయలు ఖర్చు తో ఈ రహదారిని విఎంఆర్డిఏ ద్వారా చేపట్టడం జరుగుతోందని తెలిపారు.ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేసిన మిగిలిన పనులను కూడ త్వరలో ప్రారంభించి వేగంగా పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. రామ్మోహన్‌రావు, ఈఈ మురళీకృష్ణ, డి.ఈ.శ్రీనివాస్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన అవంతీ



భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వాస్తవ పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకునేందుకు మంగళవారం రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు మంగళవారం ఆకస్మికంగా సంద ర్శించారు. రోగులకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. రోగులను ఆసుపత్రి సిబ్బంది కాకుండా రోగుల బంధువులు వీల్‌చైర్‌లో తీసుకొని పోవడం గమనించారు. రోగులకు నాణ్యమైన చికిత్స అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశిం చారు. ఆసుపత్రిలో ఓపి రిజిస్టర్‌ని పరిశీలించారు. అలాగే చుట్టు పక్కల ఉన్న పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. అనంతరం ఎ.పి గురుకుల బాలికల హాస్టల్ కి వెళ్లి అక్కడ క్లాసులో విద్యార్థిని తో మాట్లాడుతూ హాస్టల్ లో అన్ని వసతులు బాగున్నాయా లేదో హాస్టల్లో వంటలు ఎలా ఉన్నాయో చెక్ చేసి విద్యార్థినిలు తో కలసి భోజనం చేశారు. అక్కడ నుంచి పార్టీ క్యాంప్ కార్యాలయంలో వార్డు సచివాలయాల కార్యదర్శిలు, వాలంటీర్లతో మాట్లాడారు. జగనన్న చేస్తున్న అభివృద్ధి పనులు ,పథకాలు, ప్రజలకు అందాలని చెప్పారు. ప్రతి వాలేంటరి ఒక సైనికుడు లా పని చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరెండేంట్ దిద్దే సిదార్ధ్ కుమార్, డాక్టర్ లు పూర్ణిమ, కనకదుర్గ, సిబ్బంది ముంతాజ్, వైసిపి నాయుకులు ఎం,షణ్ముఖరావు, వాసుపల్లి కొండబాబు, గుండాసు మదునాయుడు, జీరు.వెంకటరెడ్డితదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల పెంపకం యూనిట్ల చెక్కుల పంపిణీ



పొలాకి : గొర్రెల పెంపకం నిమిత్తం మంజూరైన యూనిట్ల కింద సారవకోట మండలం బుడితి గ్రామానికి చెందిన గద్దిబోయిన ఆదినారాయణ, ఈగల సిమ్మయ్య, ముద్ద జగ్గయ్య, బోళ్ల అప్పన్నలకు రోడ్లు, భవనాల శాఖా మంత్రి ధర్మాన కృష్ణదాస్ రూ. 14, 500 చొప్పున చెక్కులు అందజేశారు. మబగాం క్యాంపు కార్యాలయంలో మంగళ వారం ఉదయం జరిగిన కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయ కులు తులసీదాస్ తది తరులు పాల్గొన్నారు.

ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
- ఎడిటర్






















## రైల్వే ప్రయాణికులకు షాక్..!



న్యూఢిల్లీ : కొత్త ఏడాది తొలిరోజు నుంచే రైల్వే ప్రయాణికులకు షాక్ తగలనుంది. రైలు చార్జీలను మంగళవారం అర్థరాత్రి నుంచి పెంచుతున్నట్టు రైల్వే మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అన్ని తరగతుల ప్రయాణీకుల చార్జీలను స్వల్పంగా పెంచుతూ ఉత్తర్వులను జారీ చేసింది. ఆర్డినరీ, నాన్-ఏసీ రైళ్లలో కిలోమీటర్‌కు పైసా చొప్పున, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో కిలోమీటర్‌కు రెండు పైసలు చొప్పున చార్జీలను పెంచారు. ఏసీ క్లాస్‌కు కిలోమీటర్‌కు 4 పైసల చొప్పున చార్జీలను పెంచినట్టు రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది.

ఐదేళ్ల నుంచి రైల్వే చార్జీలను పెంచని ద ృష్ట్యే రైలు చార్జీలను హేతుబద్ధీకరించామని వెల్లడించింది. చివరిసారిగా 2014-15లో రైలు చార్జీలను పెంచారు. చార్జీల పెంపుతో పాటు రైళ్లలో ప్రయాణీకుల వసతి, సౌకర్యాలను మెరుగుపరుస్తామని, కోచ్‌ల ఆధునీకరణ, స్టేషన్లలో మౌలిక సదుపాయాలను అభివ ృద్ధి చేస్తామని రైల్వే మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.







VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com